GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం- ఫిబ్రవరి, 21-2026 పేజీలు : 3

జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్

-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో సీఎం రేవంత్‌రెడ్డి

టీ మీడియా , ఫిబ్రవరి 20 ,ఢిల్లీ బ్యూరో : కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఆర్టిఫిషియల్(కృత్రిమ మేధ) ఇంటెలిజెన్స్ మంత్రిత్వ శాఖ అవసరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలు పర్యవేక్షించేందుకు జాతీయ ఏఐ వార్ రూమ్ ఉండాలని ప్రతిపాదించిన సీఎం కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లోనే నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సీఎం అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే ఏఐ స్టార్టప్ విలేజ్ ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.ప్రపంచమంతటినీ ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత తదితర అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమన్నారు. దిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో ప్రసంగించిన సీఎం మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో గుర్తుచేశారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని ఇది మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని సీఎం అభివర్ణించారు.

ఏఐ రోడ్‌మ్యాప్ అవసరం

మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని అన్నారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం చెప్పారు. పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని

హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్ ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలన్నారు. దేశానికి తక్షణ జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. సెమీకండక్టర్ చిప్ తయారీ, జీపీయూ సామర్థ్యాలు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, అప్లికేషన్ల అభివృద్ధిలో భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు.

ఏఐ వార్?రూమ్ ఏర్పాటు చేయాలి

ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్రం--రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లోనే ఆ వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై తలెత్తుతున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చనన్నారు. అయితే సరైన రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

మేం సిద్ధం

యువతను ఏఐ-ఆధారిత

గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్..

-అస్వస్థతకు గురైన 25 మంది విద్యార్థులు

టీ మీడియా , ఫిబ్రవరి 20 ,రేగోడ్ :మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో భోజన తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. 25 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లు వాంతులు, విరేచనాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి అధికారులు విచారణ చేపట్టారు.గురువారం (ఫిబ్రవరి 19) రాత్రి తిన్న భోజనం వికటించి 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చోటు చేసుకుంది. రోజులాగే రాత్రి పూట భోజనం చేసిన విద్యార్థినిలు తెల్లవారు జామున నుండి వరుసగా వాంతులు, విరేచనాలు చేసుకోవడాన్ని పాఠశాల సిబ్బంది గుర్తించారు. వీరితోపాటు ఎస్ఎస్‌సీ ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీంలో నలుగురు ఉపాధ్యాయులు ఈ అస్వస్థత బారిన పడ్డారు.అస్వస్థతకు గురైన హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు విద్యార్థినులను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. వీరిలో పది మంది విద్యార్థినిలకు చికిత్స అందించగా ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ఫుడ్ పాయిజన్ కారణంగానే విద్యార్థినిలు వాంతులు చేసుకున్నారని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని విద్యార్థినులను విచారించారు. తమకు ఎలాంటి భయాలు వద్దని, పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినిలకు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.అస్వస్థతకు గురైన విద్యార్థులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కస్తూర్బా గాంధీ పాఠశాలకు తరలించారు. పాఠశాలలోనే హెల్త్ క్యాంప్ ఏర్పాటుచేసి చికిత్స అందిస్తామన్నారు. విద్యార్థినీల తల్లిదండ్రులు కూడా ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రిన్సిపాల్ అన్నారు.

శ్రీవారికి పుష్పాల సేవ..

-ఏడాదికి 2.70 లక్షల కిలోలు వినియోగం

టిమీడియా, ఫిబ్రవరి20, తిరుమల: భక్తి, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంతో 61 ఎకరాల్లో విస్తరించిన టీటీడీ ఉద్యానవనాలుశ్రీవారి పుష్ప కైంకర్యానికి వెన్నుముకగా టీటీడీ ఉద్యానవన విభాగందాతల సహకారంతో పుష్పోత్పత్తి, ఉద్యానవన సంరక్షణపురాణాల్లో పుష్ప మండపంగా పిలువబడిన కలియుగ వైకుంఠమైన తిరుమల క్షేత్రంలో శ్రీవారి పుష్ప కైంకర్యానికి విశేష ప్రాధాన్యత ఉంది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా నభూతో నభవిష్యత్ అన్న చందంగా తిరుమలలో స్వామివారికి అనునిత్యం పుష్ప కైంకర్యాలు నిర్వహిస్తారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన పుష్ప కైంకర్యాలకు నిర్విఘ్నంగా పుష్పాలను సరఫరా చేస్తూ స్వామివారి పుష్ప కైంకర్యాలకు టీటీడీ ఉద్యానవన విభాగం వెన్నుముకగా నిలుస్తోంది.తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యానవన విభాగం 1991 నుండి తిరుమల, తిరుపతిలోని ఉద్యానవనాల అభివృద్ధి, సంరక్షణతో పాటు శ్రీవారి ఆలయానికి అవసరమైన పుష్పాల సరఫరాలో కీలక పాత్ర పోషిస్తోంది.తిరుమల, తిరుపతి ప్రాంతాల్లో మొత్తం 61 ఎకరాల విస్తీర్ణంలో భక్తి, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంతో టీటీడీ ఉద్యానవనాలు విస్తరించి ఉన్నాయి.ఇందులో 54 ఎకరాలు అలంకార ఉద్యానవనాలు,

మిగతా 3లో

ప్రమాదంలో 9 కోట్ల ఐటీ ఉద్యోగాలు

- ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ నందన్ నీలేకని

టిమీడియా, ఫిబ్రవరి20, ఢిల్లీ :ప్రమాదంలో 9 కోట్ల ఐటీ ఉద్యోగాలు.. కోడింగ్ వచ్చినా జాబ్స్ రావన్న ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ఐటీ రంగంలో ఏఐ సృష్టిస్తున్న ప్రకంపనలపై ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ నందన్ నీలేకని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐ అనేది కేవలం ఒక కొత్త సాంకేతికత మాత్రమే కాదని.. అది ఐటీ ఇండస్ట్రీ పునాదులనే మార్చేసే ఒక భారీ విప్లవం అని చెప్పారు. ముఖ్యంగా టాలెంట్ ట్రాన్స్‌ఫర్మేషన్ అనేది ఇప్పుడు అత్యంత కీలకమైనదిగా మారిపోయిందని ఆయన స్పష్టం చేశారు. పాత చింకాయపచ్చటి చందంగా టెక్ కంపెనీలు ఇకపై పనిచేస్తాం అంటే వాటి మనుగడ కష్టమేనని నీలేకని వ్యాఖ్యలు చెబుతున్నాయి.కోడింగ్ యుగం ముగిసింది..ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అంటే ప్రధానంగా కోడ్ రాయడమే ఉండేది. కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండదని నీలేకని తేల్చి చెప్పారు. ఇకపై కోడ్ రాయడం అసలైన టార్గెట్ కాదు.. ఏఐ ఏజెంట్లను సరైన పద్ధతిలో పనిచేయించడమే టెక్కీలకు అసలైన టాస్క్. ఏఐ వల్ల పాత పద్ధతుల్లో వ్యాపారాలు సాగవని, కంపెనీలు తమ పనితీరును సమూలంగా మార్చుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు నీలేకని. గతంలో మొబైల్ లేదా క్లౌడ్ టెక్నాలజీ వచ్చినప్పుడు పాత వాటిపై కొత్త పొరను జోడించినట్లు ఉండేదని.. కానీ ఏఐ మాత్రం వ్యవస్థను మొత్తం రీవైరింగ్ చేసేస్తోందని అన్నారు.ఏ జాబ్స్ పోతాయి? ఏవి వస్తాయి?ఏఐ రాకతో దాదాపు 9 కోట్ల టెక్ ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని నీలేకని కుండబద్దలు కొట్టారు. ముఖ్యంగా రిపీటెడ్ టాస్క్స్ చేసే జాబ్స్ కనుమరుగవుతాయని చెప్పారు.పోయే ఉద్యోగాలు: ఫ్రంట్-ఎండ్ వెబ్ డెవలపర్స్, క్వాలిటీ

అస్యూరెన్స్ టెస్టర్స్, ఐటీ సపోర్ట్ స్పెషలిస్ట్స్, సాధారణ బ్లాక్‌చైన్ డెవలపర్స్ జాబ్ రోల్స్ భారీగా తగ్గుతాయని నీలేకని చెప్పారు.కొత్త అవకాశాలు: అయితే ఇదే సమయంలో 17 కోట్ల మంది టెక్ నిపుణులకు కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని నీలేకని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కారణంగా.. ఏఐ ఇంజనీర్లు, ఏఐ ఫొరెన్సిక్ అనలిస్ట్‌లు, ఫార్వర్డ్ డెప్లాయిడ్ ఇంజనీర్లు, ఏఐ లీడ్స్ అండ్ డేటా అనోటేటర్ల వంటి సరికొత్త రోల్స్‌కు డిమాండ్ భారీగా పెరుగుతుందని చెప్పారు. అంటే పోతున్న జాబ్స్ కంటే డబుల్ జాబ్స్ ఏఐ వల్ల కొత్తగా క్రియేట్ అవుతున్నాయని తెలుస్తోంది.పాత వ్యవస్థలే అసలైన సవాలు..కొత్త ప్రాజెక్టుల కోసం ఏఐతో కోడ్ రాయడం చాలా సులభమని, కానీ అసలైన సవాలు 'బ్రౌన్‌ఫీల్డ్' అని పిలిచే పాత లెగసీ సిస్టమ్స్‌తోనే ఉందని నీలేకని పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా ఉన్న పాత డేటా.. డాక్యుమెంటేషన్ లేని కోడింగ్ విధానాలను ఆధునీకరించడం అనేది ఒక పాత ఇల్లు కదులుతుండగా దాన్ని బాగు చేయడం లాంటిదని అభివర్ణించారు. కంపెనీలు తమ టెక్నికల్ డెట్ వదిలించుకోవడానికి ఏఐని ఎలా వాడుకుంటాయనే దానిపైనే వాటి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఒక్కమాటలో చెప్పారు.సో రానున్న కాలంలో ఏఐ వల్ల అవకాశాలకు కొదవ లేదని, అయితే దాన్ని అమలు చేయడంలోనే అసలైన రిస్క్ ఉందని ఆయన హెచ్చరించారు. ప్రతి సంస్థా ఏఐని సమర్థవంతంగా అమలు చేయలేకపోవచ్చు. ఉద్యోగులకు కేవలం కొత్త టూల్స్ నేర్పించడం కాకుండా.. వారి ఆలోచనా దృక్పథాన్ని మార్చడంపై కంపెనీలు దృష్టి సారించాలని సూచించారు. భవిష్యత్తులో అత్యంత కష్టపడి పనిచేసే వారి కంటే.. మార్పులకు సంసిద్ధంగా ఉన్న వారికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నందన్ నీలేకని సూచిస్తున్నారు.

అల్ప పీడనం ఎఫెక్ట్..

-రెండ్రోజుల పాటు భారీ వర్షాలు.

టీ మీడియా , ఫిబ్రవరి 20 ,అమరావతీ బ్యూరో:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. హిందూ మహాసముద్రం, దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంపై విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాబోయే 48 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు అంచనా వేశారు. తర్వాత ఆ అల్పపీడనం పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందందని అధికారులు పేర్కొన్నారు.అయితే ఈ అల్పపీడన ప్రభావంతో , ఆదివారం రాష్ట్రంలోని పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెళ్లడించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని స్పష్టం చేశారు.ఇక రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలతో కూడిన వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని.. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షం పడేటప్పుడు ప్రజలు ఎవరూ చెట్ల క్రింద ఉండరాదని, సముద్ర తీర ప్రాంతాల్లోని మత్స్యారులు ఎవరూ సముద్రంలోకి చేపల వేటలకు వెళ్లకూడదని సూచించారు.

భర్త టీవీ సౌండ్ తగ్గించమంటే

- కత్తితో పొడిచి హత్య చేసింది

టిమీడియా, ఫిబ్రవరి20, మంగళగిరి: టీవీ సౌండ్ తగ్గించమన్నందుకు జరిగిన గొడవ కారణంగా కట్టుకున్న భర్తను భార్య హత్య చేసిన ఘటన గుంటూరు జిల్లా మంగళగిరి పరిధిలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ అనే 26 ఏళ్ల యువకుడు వృత్తి రీత్యా ఏసీ మెకానిక్. అదే ప్రాంతానికి చెందిన క్రాంతి అనే వివాహిత భర్త జైలుకి వెళ్లడంతో ఒంటరిగా ఉంటోంది.ఆమెతో అహ్మద్?కు సంవత్సరంనర క్రితం పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా వివాహేత సంబంధానికి దారితీసింది. కొన్నాళ్లు సహజీవనం కొనసాగించిన ఈ ఇద్దరూ కొన్ని నెలల క్రితమే పెళ్లి చేసుకున్నారు. సహ జీవనంలో ఇద్దరి మధ్య ఉన్న సఖ్యత పెళ్లి చేసుకుని సంసార బంధంలోకి అడుగుపెట్టాక దూరమైంది. పెళ్లయిన కొన్నాళ్లు సాఫీగా సాగిన ఈ ఇద్దరి కాపురంలో కలతలు రేగాయి. అహ్మద్, క్రాంతికి అస్సలు పడేది కాదు. ఈ క్రమంలోనే.. గురువారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం కావడంతో అహ్మద్ ఉపవాసం పాటిస్తూ నమాజ్ చేసుకుంటూ ఉన్నాడు.ఏసీ రిపేర్ వర్క్ ముగించుకుని గురువారం మధ్యాహ్నం అహ్మద్ ఇంటికి అలసిపోయి వచ్చాడు. ఆ సమయంలో ఇంట్లో

మిగతా 2లో

చల్లారని క్యాతనపల్లి

పొలిటికల్ మంట

-ఎండ్ కార్డ్ పడేదెప్పుడు..?

టీ మీడియా, ఫిబ్రవరి 20, రామకృష్ణపూర్: మాట ఇచ్చాం మడమతిప్పం అంటున్నారు లోకల్ కామ్రేడ్‌లు.. కాదు.. కాదు.. కాంగ్రెస్‌తో కలిసుంటేనే కలదు సుఖం అంటోంది కామ్రేడ్ అదిష్టానం. ఇంత జరిగాక వెనక్కి తగ్గితే ప్రజల్లో చులకన అవుతామంటున్నారు లోకల్ ఎర్రన్నలు. అలా కాదు మరోసారి ఆలోచించండి.. భవిష్యత్ అవసరాల కోసం ఒక్క అడుగు వెనక్కి వేస్తే తప్పేమీ లేదంటోంది ఆ పార్టీ అధినాయకత్వం.టికెట్ల పంపకాల నుండి మొదలు నామినేషన్ల వరకు.. ఎన్నికల నుండి మొదలు ఫలితాలు విడుదల చైర్మన్ పీఠం వరకు.. ఆందోళనలు, దాడులు, అరెస్ట్‌లు, సస్పెన్స్‌ల మీద సస్పెన్స్‌లు.. ట్విస్టుల మీద ట్విస్ట్‌లతో ఎటు తెగడం లేదు క్యాతన్‌పల్లి పురపాలకవర్గ ఎన్నిక పంచాయితీ. ఓ వైపు ఇంకా కొనసాగుతున్న క్యాంపులు.. తాడోపేడో తేల్చుకుంటాం అంటున్న కారు తమ్ముళ్ల ప్రతిజ్ఞలు.. చైర్మన్ పీఠం కోసం కాంగ్రెస్ చేస్తున్న విశ్వ ప్రయత్నాలతో క్యాతన్‌పల్లి చైర్మన్ పీఠం ఎన్నిక పీక్స్ కు చేరింది. ఇంతకీ క్యాతన్‌పల్లిలో ఏం జరగబోతోంది.. ఎన్నికల కమిషన్ ఏం నిర్ణయం తీసుకోబోతుంది. మంత్రి వివేక్.. మంకు పట్టే విజయం సాదిస్తుందా.. ప్రజాస్వామ్యమే గెలుస్తుందంటున్న బీఆర్ఎస్ కూటమి నెగ్గుతుందా..? క్యాతన్‌పల్లి కహానీ కి ఎండ్ కార్డ్ పడేదెప్పుడన్న చర్చ మొదలైంది.మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి.. కేవలం 22 వార్డులు మాత్రమే ఉన్న ఈ మున్సిపాలిటీ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది

మొదలు ఎన్నికలు ముగిసి ఫలితాలు వచ్చి... చైర్మన్ ఎన్నిక మొదలయ్యేంత వరకు ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లతో ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ మున్సిపాలిటీ సింగరేణి కార్మిక క్షేత్రం కావడం కామ్రేడ్‌లకు మంచి పట్టు ఉండటంతో సీపిఐతో పొత్తుకు అటు అధికార పార్టీ కాంగ్రెస్, ఇటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పట్టుపట్టింది. మంత్రి వివేక్ తో జరిగిన చర్చలు విఫలమవడం.. సీట్ల సర్దుబాటులో సీపిఐ కలిసిరాకపోవడంతో పోటీ తప్పలేదు. సీపిఐ తో పొత్తు పొడుపులో చివరికి గులాబీ పార్టీనే పై చేయి సాధించింది. అదిగో అక్కడ పడ్డ తొలి అడుగు కాంగ్రెస్ ఓటమిని ఖరారు చేసింది.ఫిబ్రవరి 11వ తేదీన జరిగిన ఎన్నికల్లో క్యాతన్‌పల్లిలో ఘోరా పరాజయాన్ని మూటగట్టుకుంది అధికారిక పార్టీ కాంగ్రెస్. దీనికి ఆ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ఒక కారణం అయితే ఆయన మాటలను గుడ్డిగా నమ్మి కామ్రేడ్‌లను దూరం చేసుకోవడం మంత్రి వివేక్ చేసిన మరో తప్పు అని తేలింది. అంతే గెలుపు తర్వాత అలర్ట్ అయిన మంత్రి వివేక్ ఎలాగైనా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలని నిర్ణయించుకున్నారు. కానీ ఏం లాభం అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పొత్తులో భాగంగా 22 సీట్లున్న క్యాతన్‌పల్లిలో సీపిఐ తో కలిసి బీఆర్ఎస్ 14 స్థానాలను

మిగతా 3లో

మహాశివరాత్రి ఎఫెక్ట్..

-శ్రీశైలం మల్లన్నఆదాయం రూ.5.61 కోట్లు

టీ మీడియా, ఫిబ్రవరి 20, శ్రీశైలం: నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగాయి. ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో మల్లన్న ఆలయానికి భారీగా హుండీ ఆదాయం లభించింది. హుండీ లెక్కింపు కార్యక్రమం సుదీర్ఘంగా జరిగింది. దేవస్థానంలో భక్తులు మొక్కులు రూపంలో చెల్లించుకున్న హుండీ కానుకల లెక్కింపు ప్రక్రియ రాత్రికి ముగిసింది. గత 13 రోజులకు సంబంధించి వచ్చిన ఆదాయం వివరాలను అధికారులు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రముఖ పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీకి అనుగుణంగానే హుండీ ఆదాయం కూడా భారీగా పెరిగింది. ఈనెల 8 నుంచి 18 వరకు అంటే గత 13 రోజులు కాలంలో భక్తులు సమర్పించిన కానుకలను ఈరోజు లెక్కించారు.శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ఉభయ ఆలయాలు, హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి రూ.5 కోట్ల 61 లక్షల 81 వేల 535 రూపాయల నగదు రాబడిగా లభించిందని తెలిపారు. కేవలం నగదు మాత్రమే కాకుండా భక్తులు పెద్ద ఎత్తున బంగారం, వెండి ఆభరణాలను కూడా మొక్కులుగా చెల్లించుకున్నారు. భారతీయ కరెన్సీతో పాటు విదేశీ భక్తులు కూడ తమ భక్తిని చాటుకున్నారు. ఈ ఆదాయాన్ని గత 13 రోజులలో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు కానుకల రూపంలో సమర్పించినట్లు చైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు తెలిపారు.హుండి లెక్కింపులో నగదుతో పాటు 124 గ్రాముల 500 మిల్లి గ్రాములు బంగారం, అలానే వెండి 5 కేజీల 550 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. నగదు, బంగారంతో పాటు యుఎస్ఏ డాలర్లు 22,

మిగతా 3లో

ఇంట్లోనే దుకాణం



-రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు.

టీ మీడియా, ఫిబ్రవరి 20, మార్కాపురం:ఆయనో వ్యవసాయశాఖ అధికారి... ఎరువుల దుకాణంలో నకిలీ మందులు విక్రయిస్తున్నారంటూ వ్యాపారిని బెదిరించి లంచం డిమాండ్ చేశాడు... కనీసం శాంపిల్స్ కూడా సేకరించకుండా లంచం ఎలా డిమాండ్ చేస్తారని ప్రశ్నిస్తే, అదంతా నాకు తెలియదు, నీ దుకాణంలో నకిలీ సరుకుందని నివేదిక పంపిస్తే నీ పని ఖతం అంటూ హుంకరించాడు... అయితే ఆ అధికారికి లంచం ఇవ్వడానికి నిరాకరించిన ఆ వ్యాపారి ఏసిబి అధికారులను ఆశ్రయించడంతో ఇంట్లోనే లంచం తీసుకుంటున్న ఆ అవినీతి అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.మార్కాపురం జిల్లా కంభం వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్ తన ఇంటిలో 20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కాడు... కంభం మండలం తురిమెళ్ళ గ్రామానికి చెందిన ఎరువుల దుకాణదారుడు రవీంద్ర కుమార్ దగ్గర నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఒంగోలు ఏసీబీ ఇన్చార్జ్ డిఎస్పీ రామకృష్ణుడు తెలిపారు... సాధారణంగా ప్రతియేటా ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేసి నివేదికలు ఉన్నతాధికారులు పంపాల్సి ఉండగా తురిమెళ్ళలో రవీంద్ర దుకాణంలో ఎలాంటి శాంపిల్స్ సేకరించకుండానే తప్పుడు నివేదిక పంపుతానని వ్యవసాయశాఖ అధికారి షేక్ మహమ్మద్ బెదిరించాడని తెలిపారు... తన దుకాణంలో ఎలాంటి శాంపిల్స్ సేకరించకుండా అధికారి లంచం కోసం బెదిరిస్తున్నట్టు బాధితుడు తమని ఆశ్రయించడంతో లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రామకృష్ణుడు తెలిపారు... తర్వాత వ్యవసాయ శాఖ కార్యాలయంలో కూడా అధికారులు సోదాలు నిర్వహించారు.

గురుకులాలకు మహర్దశ

-తనిఖీలు నిర్వహించడానికి నోడల్ అధికారులు

టీ మీడియా , ఫిబ్రవరి 20 ,హైదరాబాద్ బ్యూరో: రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం, భద్రతకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. గురుకుల విద్యార్థులకు విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వాటిని వేగంగా పరిష్కరించడంతో పాటు మెరుగైన పర్యవేక్షణ చేయాలని జిల్లా అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేసింది. క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడానికి నోడల్ అధికారులను నియమించాలని ఆదేశాలు జారీ చేసింది. డిటైల్డ్ ఎంక్వైరీ క్యాలెండర్‌ను ముందుగానే తయారు చేయాలని స్పష్టం చేసింది. జిల్లా షెడ్యూల్‌కు అనుగుణంగా, సంబంధిత అన్ని విభాగాలకు వాటిని అందజేయాలని స్పష్టం చేసింది. నోడల్ అధికారులు నిర్దిత షెడ్యూల్ ప్రకారం తనిఖీలు నిర్వహించాలని, విద్యా సంస్థల సరైన పనితీరును నిర్ధారించడానికి ఆకస్మిక సందర్శనలను కూడా నిర్వహిస్తారని వెల్లడించింది. అధికారులు గురుకుల పాఠశాలలను సందర్శించిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకోవడానికి తనిఖీ నివేదికలను తయారు చేసి వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. ఏ చర్యలు తీసుకున్నారో వెంటనే తెలియజేయాలని జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. తీసుకున్న చర్యల నివేదికను ప్రతి నెల అయిదో తేదీలోపు సంబంధిత విభాగాధిపతులు, కార్యదర్శులకు తప్పకుండా సమర్పించాలని ఆదేశాల్లో ప్రభుత్వం పేర్కొంది.

ఉన్నత చదువులు తో ఉజ్వల భవిష్యత్తు

టీ మీడియా , ఫిబ్రవరి 20 ,తిరుమలాయపాలెం

:విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థుల వీడ్కోలు పార్టీని ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులంతా కూడా రాబోయే ఎగ్జామ్స్ లో బాగా చదువుకొని మంచి మార్కులు సాధించాలనీ, అదేవిధంగా ఉన్నత చదువులు చదువుకొని, కళాశాలకు, వారి తల్లిదండ్రులకు, గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ గ్రూపు పూర్వ విద్యార్థులు, ఏసిపి గ్రూపు విద్యార్థులకు మినీ మ్యాజిక్ వాటర్ ప్యూరిఫైయర్ అందచేయడం జరిగింది. దీనిని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఆవిష్కరించి ఏసీపీ గ్రూప్ విద్యార్థులను అభినందించడం జరిగింది. అదే విధంగా నారాయణరావు గారి ద్వారా గత రెండున్నర దశాబ్దాలుగా ప్రసన్న ఇండస్ట్రీస్ వారు ఒకేషనల్ విద్యార్థులకు ఇస్తున్న బహుమతులను, ఆయా కోర్సుల్లో ప్రతిభ కనపరచిన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరావు, లలిత,ఉపేందర్ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనికి సహకరించండి

ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

టీ మీడియా ,ఫిబ్రవరి 20 ,తిరుమలయపాలెం:బాల్య వివాహాలను నిర్మూలించడానికి మండల ప్రజల సహకరించాలని తిరుమలాయపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ కోరారు .యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన ప్రచార రథాన్ని మండలంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను చేయడం వలన బాలల యొక్క భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసిన వారం అవుతామని అన్నారు బాలివివాహాలను చేయడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆడపిల్లలకు ఇది శాపమని పేర్కొన్నారు బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే బాలికకు 20 సంవత్సరాలు నిండిన తర్వాతనే మగ వ్యక్తికి వివాహం చేయాలని అలాకాని ఎడల ఈ చట్టం ప్రకారము చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు .ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహరహిత ఖమ్మం జిల్లా కై ప్రచారట దాన్ని గత వారం రోజులుగా జిల్లా అంతటా విస్తృత ప్రచారం చేస్తున్నామని జిల్లాలోని 21 మండలాలలో ఈ ఈ రథయాత్ర జరుగుతుందని తెలిపారు కావున ప్రజలందరూ సహకరించి బాల్య వివాహ రహిత ఖమ్మం జిల్లాను 2030 లోపే నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ సభ్యులు రవీందర్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుడితండాలో ఘనంగా భోగ్ బండారో

టీ మీడియా,ఫిబ్రవరి20, సింగరేణి (కారేపల్లి): కారేపల్లి మండలం మాణిక్యారం (గుడితండా)లో సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు ఈ సందర్భంగా శుక్రవారం భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తండా నాయకుడు. కారుభారీ భూక్యా హుస్సేన్ నాయక్, ధారావత్ రాములు నాయక్ ఆధ్వర్యంలో తండావాసులు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి పూజలు జరిపారు. వండిన నైవేద్యాన్ని అగ్ని దేవునికి అర్పిస్తూ భోగి బండారు నిర్వహించారు. ఈ సందర్భంగా తండా పెద్ద భూక్య హుస్సేన్ మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని,పడి పంటలు బాగా పండాలని దేవుని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు. ధారావత్ కిషన్. భూక్యా రంగారావు, తండా వాసులు ధారవత్ వికాస్, భూక్యా కిషన్, ధారావత్ వస్రం, భూక్యా సురేష్, ధారవత్ బాలు, శివ, లాలు, రవి, అజ్మీర నాగేష్, ధారవత్ మహేష్, రాజేష్, భూక్యా తరుణ్, భూక్యా రమేష్, ఈశ్వర్.నరేష్, హరి, సందీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ఇంటర్నల్ మార్కుల తనిఖీ

టీ మీడియా,ఫిబ్రవరి20, సింగరేణి (కారేపల్లి): సింగరేణి మండలం లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల ను ప్రత్యేక తనిఖీ బృందాలు శుక్రవారం పరిశీలన ప్రారంభించినట్లు మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు తెలిపారు. మార్కుల తనిఖీ కి కోమట్లగూడెం హైస్కూల్ హెచ్ఎం తేజావత్ శారద, బాజుమల్లయిగూడెం హైస్కూల్ హెచ్ ఎం. వేణుమాధవరావు ఆధ్వర్యంలో రెండు బృందాలు పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క నోట్ పుస్తకాలను పరిశీలించి విద్యార్థులు సాధించిన మార్కులను ఇంటర్నల్ మార్కులు గా ధృవీకరణ జరిపుతున్నారన్నారు. ఈ పరిశలన శనివారం కూడా కొనసాగుతుందని ఎంఈఓ జయరాజు తెలిపారు.

సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు..

-పేల్చేస్తామంటూ ఈమెయిల్

టిమీడియా, ఫిబ్రవరి20, హైదరాబాద్: సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. శుక్రవారం బాంబు బెదిరింపు ఈమెయిల్ పంపారు ఆగంతకులు. ఈ క్రమంలో బాంబు స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు పోలీసులు. రెండు రోజుల క్రితం కూడా సీబీఐ కోర్టుకు బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. మరోసారి బాంబు బెదిరింపులు రావడంతో అలర్ట్ అయ్యారు పోలీసులు. బెదిరింపు ఈమెయిల్ పంపిన ఆగంతకులను ట్రేస్ చేందుకు సన్నాహాలు చేస్తున్నారు పోలీసులు.ఇదిలా ఉండగా.. బుధవారం కూడా ఇదే తరహాలో సీబీఐ కోర్టుకు, కరీంనగర్ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. బుధవారం ఉదయం 9.05 గంటలకు నాంపల్లిలో సీబీఐ కోర్టు సూపరింటెండెంట్, కరీంనగర్ లోని జిల్లా జడ్జీకి మెయిల్స్ వచ్చాయి. కోర్టులో12 ఆర్డీఎక్స్ బాంబులు అమర్చామని, మధ్యాహ్నం 12:05 గంటలకు పేలుతాయని మెయిల్లో పేర్కొన్నారు. కానిస్టేబుల్స్ తో పాటు కోర్టు సిబ్బందిని వెట్టిచాకిరీ చేయిస్తున్నారని అందుకే ఇలా చేస్తున్నామని తెలిపారు. బాంబులు పేలకపోతే కోర్టు ప్రాంగణంలోకి చొరబడి ఆత్మహుతికి పాల్పడతామన్నారు.మెయిల్స్ చదివిన కోర్టు సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. వారు వచ్చి కోర్టులోంచి జడ్జీలు, న్యాయవాదులు, ఇతర సిబ్బందిని ఖాళీ చేయించారు. డాగ్ స్క్వాడ్లతో తనిఖీలు చేశారు.బాంబు లేదని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఘటనపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. రెండు రోజుల వ్యవధిలోనే రెండు సార్లు బాంబు బెదిరింపులు రావడంతో సీరియస్ గా తీసుకున్నారు పోలీసులు.

ఈ బెదిరింపుల వెనక సంఘ విద్రోహ శక్తులు ఉన్నాయా లేక ఆకతాయిల పనా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

అనంతబాబుతో పోలీసులు కుమ్మక్కయ్యారు

- సుప్రీంకోర్టు ఆగ్రహం

టిమీడియా, ఫిబ్రవరి20, అమరావతి : దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుతో పోలీసులు కుమ్మక్కయ్యారని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. డిఫాల్ట్ బెయిల్ వచ్చేలా ఛార్జిషీట్ ఆలస్యం చేశారని మండిపడింది. బాధ్యులపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించింది. నవంబర్ 30వ తేదీ లోపు కేసు విచారణ పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది.దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి, డోర్ డెలివరీ చేసిన కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్సీ అనంతబాబుతో పోలీసులు మిలాఖత్ అయ్యారని అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహించింది. అప్పట్లో తప్పు చేసిన పోలీసులపై ఇప్పటి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీసింది. డీజీపీ, జిల్లా ఎస్పీ ఏం చేస్తున్నారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ప్రశ్నలు సంధించింది. కేసు ట్రయల్ కోసం సీనియర్ న్యాయాధికారిని నియమించి రోజువారీ విచారణ జరిగేలా చూడాలని హైకోర్టును ఆదేశించింది.అందుకోసం మార్చి 31వ తేదీ వరకు గడువు విధించింది. విచారణలో జోక్యం చేసుకొని అడ్డంకులు సృష్టించవద్దని హైకోర్టుకు సుప్రీం నిర్దేశించింది. నవంబర్ 30 లోపు కేసు విచారణ పూర్తి చేయాలని ట్రయల్ కోర్టుకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి దర్యాప్తు చేతగాకపోతే కేసును సీబీఐకి అప్పగించాల్సి వస్తుందని సీజేఐ తేల్చిచెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో పాలకులతో కుమ్మక్కైన పోలీసులకు సుప్రీంకోర్టు ఆదేశాలు చెంపపెట్టని ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు అన్నారు. విచారణ పూర్తికి గడువు నిర్దేశించడంతో ప్రత్యేక కోర్టు ఏర్పాటుచేసే అవకాశం ఉందన్నారు.

అజ్ఞాతంలోకి జారుకున్న అనంతబాబు డ్రైవర్ హత్యకేసు విచారణకు గడువు నిర్దేసిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు సహా తన భార్యపై సిట్ ఛార్జిషీట్ వేయడంతో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు అజ్ఞాతంలోకి జారుకున్నారు. గన్‌మెన్లు, వ్యక్తిగత సిబ్బందిని వదిలేసి శాసనమండలి సమావేశాల నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయారు. అనంతబాబు భార్య లక్ష్మీదుర్గ కోసం ఇప్పటికే పోలీసులు గాలిస్తున్నారు. సుబ్రహ్మణ్యం హత్యలో అనంతబాబుతో పాటు ఆయన భార్య అనంత లక్ష్మీ దుర్గ అలియాస్ రోజా కూడా పాల్గొన్నారని సిట్ తేల్చింది. ఈ హత్యకు ప్రేరేపించటమే కాకుండా ఈ నేరంలో అనంతబాబుకు అన్ని విధాలా ఆమె సహకరించారని నిర్ధారించింది.

ఫిజియోథెరపీ,రిహాబిలిటేషన్ శిబిరంను సద్వినియోగం చేసుకోండి.

-గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న

టీ మీడియా,ఫిబ్రవరి20, సింగరేణి (కారేపల్లి): మిషన్ వాక్ పౌండేషన్, మిషన్ వాక్ న్యూరో రిహాబ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉచితంగా ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ శిబిరం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గిరిజన నాయకుడు అజ్మీర వీరన్న కోరారు. కారేపల్లి లో ఆయన మాట్లాడుతూ కారేపల్లి మండలం కొత్త తండాకు చెందిన డాక్టర్ బాధావత్ రవి మిషన్ వాక్ పౌండేషన్ లని ప్రముఖ న్యూరో రిహాబిలిటేషన్ నిపుణులుగా ప్రసిద్ధి చెందారన్నారు. డాక్టర్ బాధావత్ రవి ఆధ్వర్యంలో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్టర్ రవి 15 సంవత్సరాల అనుభవం కలిగిన అనుభావం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ తో పాటు బెంగళూరు, పూణే ,జైపూర్ ,ఢిల్లీ, గురుగ్రామ్, ముంబై వంటి నగరాల్లో ఫిజియోథెరపీ సెంటర్లను నడుపుతున్న అనుభవం ఉందన్నారు..శారీరకంగా ఇబ్బందులు పడుతున్న వారి కోసం ఈ ఉచిత ఫిజియోథెరపీ శిబిరం ఏర్పాటుచేశారని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారు, హైదరాబాద్ వెళ్లలేక ఫిజియోథెరపీ చేయించలేకపోతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకుని కారేపల్లి లో ఉచిత ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొట్టమొదటిసారిగా రోబోతో రోగులకు చికిత్స నిర్వహించటం జర్నుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

టీ మీడియా ,ఫిబ్రవరి 20, తిరుమలాయపాలెం :తిరుమలాయపాలెం మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో శుక్రవారం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు విగ్నేశ్వరాయాత్ ఆధ్వర్యంలో నిర్వహించడంజరిగింది. కార్యక్రమంలో గ్రామప్రజలు యూవతపాల్గొని ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ వేడుకకు ప్రత్యేక ఆహ్వానితులగా గ్రామ నూతన సర్పంచి దరావత్ సరోజినిబిబిశంకర్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. .ఈకార్యక్రంలో సర్పంచ్ డి సరోజినీ శంకర్, ఉప సర్పంచ్ ,డిఉమాభద్రి, శంకర్,మాజీ సర్పంచి డి శ్రీను,వార్డు మెంబర్లు,యాత్ కార్యకర్తలు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్సై

టీ మీడియా, ఫిబ్రవరి 20, వనపర్తి బ్యూరో :వనపర్తి జిల్లా నర్సింగాయపల్లి డిగ్రీ కళాశాల సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం ఒక్కసారిగా ఉద్రిక్తత సృష్టించింది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఈ ఘటనలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడి రోడ్డుపైనే ప్రాణాల కోసం పోరాడుతున్న పరిస్థితి నెలకొంది. అదే సమయంలో గోపాల్పేట నుండి వనపర్తికి బైకుపై వస్తున్నా జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్సై నరేష్ ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. అంబులెన్స్ తక్షణం అందుబాటులో లేకపోవడంతో ఆలస్యం ప్రాణాంతకమవుతుందని గ్రహించిన ఆయన, ఎలాంటి సందేహం లేకుండా గాయపడిన బాధితుడిని తన బైక్‌పై స్వయంగా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఎస్సై నరేష్ చూపిన ఈ వేగవంతమైన మానవీయ స్పందన అక్కడ ఉన్న ప్రజలను కదిలించింది. ప్రాణాలను కాపాడేందుకు తీసుకున్న ఆ క్షణిక నిర్ణయంపై స్థానికులు "శభాష్ పోలీస్" అంటూ ప్రశంసలు కురిపించారు.ఈ ఘటన పోలీసు సేవల్లో మానవత్వం ఎంత గొప్పదో మరోసారి చాటి చెప్పింది.

బాధిత కుటుంబానికి పరామర్శ

టీ మీడియా, ఫిబ్రవరి 20 , చిన్నంబావి : చిన్నంబావి మండల కేంద్రంలోని వెల్లటూరు గ్రామనికి చెందిన మాజీ జెడ్పిటిసి పరమళ్ల బాలకిష్టయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి స్వేరో సభ్యులు నివాళులు అర్పించారు. "స్వేరో పలకరింపు" కార్యక్రమం ద్వారా మృతిచెందిన వారి కుటుంబాలను ఓదార్చుతూ, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఒకరి మరణం సమాజానికి ఆరోగ్యకరమైన మార్గదర్శకంగా మారాలని వారు సూచించారు.అదే గ్రామంలో ఇటీవల మృతిచెందిన మరికొన్ని కుటుంబాలను కూడా పరామర్శించారు. పురుగుల మందు ప్రభావంతో ప్రాణాలు కోల్పోయిన మల్లేశ్వరి, (30) కుటుంబాన్ని ఓదార్చి, బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, చిన్నంబావి మండలంలోని కొన్ని సంఘటనలపై స్పందించారు. కొంతమంది ప్రజలను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంటూ పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారనే ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.ఈ విషయంపై చిన్నంబావి పోలీస్ స్టేషన్ ఎస్ఐ,ను కలిసి వివరాలు తెలుసుకున్నరు, ప్రజలు తప్పు చేస్తే నిజాయితీగా కేసులు నమోదు చేయాలని, రాజకీయ కారణాలతో నిర్దోషులపై కేసులు పెట్టవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో స్వేరో సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి సోమేశ్వరమ్మ , మాజీ జెడ్పీటిసి వెంకటరమణమ్మ చిన్నరెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద్ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఈదన్న, చిన్నమారు సర్పంచ్ శంకర్, వెలగోండ సర్పంచ్ శరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి శివ రెడ్డి, స్వరో డైరెక్టర్ బ్రహ్మం, చిన్నంబావి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో నల్లమందు స్వాధీనం

టిమీడియా, ఫిబ్రవరి20, హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. 2.7 కిలోల నల్లమందును మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారనే పక్క సమాచారంతో ఎస్వోటీ పోలీసులు అమీన్‌పూర్‌లోని ఓ మార్బుల్ షాపుపై దాడులు నిర్వహించారు. డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. రాజస్థాన్ నుంచి నల్లమందును హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి రూ. లక్ష నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు డ్రగ్స్ ఎక్కడి నుంచి తెచ్చారు? ఎక్కడికి తరలిస్తున్నారన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు ఎన్ని కఠినమైన ఆంక్షలు విధించిన రాష్ట్రంలో ఎక్కడో అక్కడ రోజూ మత్తు పదార్థాలు పట్టుబడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని తెలిపారు. అందుకు మత్తు పదార్థాల విషయంలో కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు.

ఇసుక అక్రమ రవాణా..

-రంగంలోకి ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

టిమీడియా, ఫిబ్రవరి20, మహాభూబాద్ :జిల్లా నర్సింహులపేట మండలం లో ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు కొందరు వ్యక్తులు. ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ చేతిలో అడ్డంగా బుక్కయ్యారు. ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కౌసల్యదేవిపల్లికి వెళ్తున్న క్రమంలో ఆకేరువాగు బ్రిడ్జీ వద్ద కాన్వాయి ఆపి, ఇసుక ట్రాక్టర్లకు జారీ చేసిన కూపన్లను పరిశీలించారు. ఇసుక ఎక్కడకు తరలిస్తున్నారని ట్రాక్టర్ డ్రైవర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కూపన్ ఒక చోట ఇసుక తరలింపు మరొక చోట కు ఉండడంతో ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ తహసీల్దార్ రమేష్ బాబును పిలిపించి ఇసుక కూపన్ల జారీ రికార్డులను పరిశీలించి ఎమ్మార్వో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సింహులపేట మండలంలో ఆకేరు వాగు పరివాహకంలో చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఎస్సై, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

భర్త టీవీ సౌండ్

టీవీ పెద్ద సౌండ్?తో వినిపించింది. క్రాంతి నట్టింట్లోనే కూర్చుని ఎక్కువ సౌండ్ పెట్టుకుని టీవీ చూస్తుండగా అహ్మద్ సౌండ్ తగ్గించమని.. తనకు ఇబ్బందిగా ఉందని చెప్పాడు. ఈ విషయంలో భార్యాభర్తల మధ్య లొల్లి మొదలైంది.ఈ గొడవ కాస్తా చిలికిచిలికి గాలివానగా మారింది. ఈ క్రమంలో.. క్షణికావేశంలో అహ్మద్?ను క్రాంతి కత్తితో పొడిచింది. గాయం కారణంగా రక్తం చాలా పోవడంతో అహ్మద్ ఫ్లోర్ మీదే కుప్పకూలిపోయాడు. క్రాంతి భయంతో అరిచి కేకలేయడంతో ఇరుగుపొరుగు వాళ్లు వచ్చి అహ్మద్?ను ఆసుపత్రికి తరలించారు. అయితే.. ఆసుపత్రికి చేరుకునే లోపే చాలా రక్తం పోవడంతో అహ్మద్ చనిపోయాడు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు.

సేంద్రీయ ఎరువులను వినియోగించుకోవాలి

టీ మీడియా ,ఫిబ్రవరి 20, టేక్మాల్ ప్రతినిధి:మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ఆలోచించాలన్నారు. మన ఆరోగ్యం కొరకు, నేల ఆరోగ్యం కొరకు ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. క్రిమి సంహారక మందులు వాడకుండా రైతులే స్వయంగా సేంద్రీయ ఎరువులు ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. మన ఇంటి వ్యర్థాలు, మన పరిసర ప్రాంతాలలో ఉండే వ్యర్థాలను సేకరించి వర్మీ కంపోస్ట్ తయారు చేసుకొని వాడుకోవాలన్నార

మైత్రీవనంలో భారీ అగ్నిప్రమాదం

టిమీడియా, ఫిబ్రవరి20, హైదరాబాద్: నిత్యం రద్దీగా ఉండే అమీర్ పేట మైత్రీవనం చౌరస్తాలోని ఆదిత్య ఎన్ క్లేవ్ బిల్లడింగ్ లో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. ఆదిత్య ఎన్ క్లేవ్ బిల్డింగ్ లోని కోచింగ్ సెంటర్ లో విద్యార్థులు చిక్కుకున్నారు. విద్యార్థులను యువకులు, పోలీసులు బయటకు తరలిస్తున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లోని ప్యానెల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కోర్టులో ఏసీబీ రైడ్స్..

-లంచం తీసుకుంటూ దొరికిన సిబ్బంది

టిమీడియా, ఫిబ్రవరి20, భూపాలపల్లి : తెలంగాణలో అవినీతి అధికారుల భరతం పడుతోంది ఏసీబీ. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు, పోలీసులు,ప్రభుత్వ సిబ్బందిని ఎక్కడికక్కడ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది. ఫిబ్రవరి 20న లంచంతీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికారు భూపాలపల్లి జిల్లా కోర్టుసిబ్బంది.భూపాలపల్లి జిల్లా కోర్టులో ఏసీబీ రైడ్స్ నిర్వహించగా రూ. 5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు కోర్టు సిబ్బంది. స్టెనోగ్రాఫర్ సాయి చరణ్, సిబ్బంది పున్నం రజిత, కొమ్ము సునీతలను అదుపులోకి తీసుకున్నారు ఏసీబీ అధికారులు. ఓ కేసుకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీలు ఇచ్చేందుకు న్యాయవాదిని లంచం డిమాండ్ చేశారు కోర్టు సిబ్బంది. దీంతో న్యాయవాది గోపాలరావు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ తో ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా కోర్టు సిబ్బందిని పట్టుకుంది ఏసీబీ.ఫిబ్రవరి 19న హైదరాబాద్ బషీర్ బాగ్లో ఓ ఫైల్‌ను ప్రాసెస్ చేయడానికి రూ.70 వేల లంచం తీసుకుంటూ ఇద్దరు విద్యాశాఖ అధికారులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

రైల్వే ప్రయాణికులకు అలెర్ట్..

-టికెట్ బుకింగ్ పై కీలక నిర్ణయం..

టిమీడియా, ఫిబ్రవరి20, ఢిల్లీ :అది ఉంటేనే ప్రయాణంరైల్వే ప్రయాణికులకు బిగ్ అలెర్ట్.. రైల్వే టికెట్ల బుకింగ్ రూల్స్ మారాయ్..ఐ ఆర్ సి టి సి ఆన్ లైన్ లో టికెట్ బుకింగ్ ప్రక్రియలో పెద్ద మార్పులు తీసుకొచ్చింది రైల్వే శాఖ. తాత్కాల్, అడ్వాన్స్ బుకింగ్ కు ఆధార్ వెరిఫికేషన్ ను తప్పని సరి చేసింది.ఆన్ లైన్ లో టికెట్ బుకింగ్ లో అక్రమాలు జరుగుతున్నాయని కంప్లైంట్స్ రావడంతో రూల్స్ ను మరింత కఠినతరం చేసింది రైల్వే శాఖ.కొత్త రూల్స్ ప్రకారం..ఆన్ లైన్ లో అడ్వాన్స్ టికెట్ బుకింగ్ చేసుకోవాలంటే ముందుగా ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ఆ తర్వాతే తమ అకౌంట్ల ద్వారా టికెట్ బుకింగ్ చేసుకోవాలి. ఆధార్ వెరిఫికేషన్ ఉంటేనే టికెట్లు అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ మొదటి రోజు బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది. మిగతావారికి మరుసటి రోజు మాత్రమే టికెట్లు బుకింగ్ చేసుకునేందుకు ఐఆర్ టీసీ అనుమతించింది.తాత్కాల్ టికెట్ బుకింగ్ కు ఆధార్ వెరిఫికేషన్ తప్పనిసరి. తాత్కాల్ కోటా దుర్వినియోగం కాకుండా అరికట్టేందుకు, నకిలీ అకౌంట్లను నియంత్రించేందుకు ఈ రూల్స్ తీసుకొచ్చినట్లు రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.ఈ మార్పులతో పాటు రైల్వే శాఖ ప్రయాణికులకు మరికొన్ని సదుపాయాలు కల్పిస్తూ ఈ ప్యాంట్రీ సేవలను ప్రారంభించింది. దీని ద్వారా ప్రయాణికులు తమ ఫుడ్ బుకింగ్ ను ప్రయాణానికి ముందే ఆర్డర్ పెట్టుకోవచ్చు. ప్రయాణంలో వారి బెర్త్ కు డెలీవరి చేస్తారు. అయితే సెలెక్ట్ చేసిన 25 రైళ్లలో మాత్రమే ఈ సౌకర్యం ఉంది. టికెట్ ధరలో ఫుడ్ చేర్చని రైళ్లలో, ఆన్ బోర్డు ప్యాంట్రీ అందుబాటులో లేని రైళ్లలో మాత్రమే ఈ సదుపాయం ఉంటుంది.

రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం

టీ మీడియా, ఫిబ్రవరి 20 ,వనపర్తి బ్యూరో :' వనపర్తి టౌన్‌లో ఆర్టీసీ కాలనీలో వెంకట్ రెడ్డి అర్టిడి జిహెచ్ఎం గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాములును మాట్లాడుతూ వనపర్తి రెడ్‌క్రాస్ సొసైటీ తక్కువ సభ్యత్వం ఉంది. రెడ్‌క్రాస్ సభ్యత్వం పెంచడానికి అందరు కృషి చేయాలన్నారు. సభ్యత్వం పెంచుకొని నూతన కమిటీ ఏర్పాట్టు చేసుకువాలన్నారు. ఈ సందర్భంగా సాహితీ కళా వేదిక సభ్యులు రెడ్‌క్రాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాములును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, కౌన్సిలర్ ప్రేమ్‌నాథ్ రెడ్డి , రెడ్‌క్రాస్ సభ్యులు పోచ రవీందర్ రెడ్డి, ఆమేధ్, రాజేంద్ర, వెంకట్ రెడ్డి, గంధం నాగరాజు, బండారు శ్రీనివాస్, సిఎంఓ ప్రతాప్ రెడ్డి, నిస్వార్థ సంస్థ అరవింద్, చేయుత, శ్రీనివాస్ రెడ్డి,తధితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున ఖర్గేతో జిల్లెల చిన్నారెడ్డి భేటీ

టీ మీడియా, ఫిబ్రవరి 20, వనపర్తి బ్యూరో : ఏఐసిసి అధ్యక్షులు రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున ఖర్గేతో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి భేటీ అయ్యారు.శుక్రవారం న్యూఢిల్లీ లోని ఇంద్రభవన్ లో జరిగిన ఈ భేటీలో ఖర్గే కి పూల బొకే ఇచ్చి రాష్ట్ర తాజా రాజకీయ పరిస్థితులపై చిన్నారెడ్డి చర్చించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనాన్ని కొనసాగించిందని, రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతామని ఖర్గేకి చిన్నారెడ్డి వివరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు సమిష్టిగా చేస్తున్న కృషిని మల్లికార్జున్ ఖర్గే అభినందించారని చిన్నారెడ్డి తెలిపారు.

మహాశివరాత్రి ఎఫెక్ట్

యు.ఎ.ఇ బిర్హమ్స్ 10, ఇంగ్లాండు ఫౌండ్స్ 25, సింగపూర్ డాలర్లు 4, ఒమన్ బైసా 100, ఆస్ట్రేలియా డాలర్లు 15, థాయిలాండ్ భట్స్ 100, యూరోలు 5, మలేషియా రింగిట్స్ 1 వంటి పలు విదేశీ కరెన్సీ కూడా ఉన్నట్లు తెలిపారు. హుండీల లెక్కింపు ప్రక్రియంత అత్యంత పారదర్శకంగా, పటిష్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య జరిగిందని, సీసీ కెమెరాలు నిఘాలో ఈ హుండీ లెక్కించామని అన్నారు. హుండీ లెక్కింపులో దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

వారానికో వార్డు అభివృద్ధి చేస్తాం

- పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

టీ మీడియా, ఫిబ్రవరి 20:' వనపర్తి బ్యూరో :' ప్రణాళిక బద్ధంగా పనిచేసే వనపర్తి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, వారానికి వార్డు సందర్శించి సమస్యల పరిష్కారానికి పాటు పడతామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పదవీ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ చేపట్టారు.వనపర్తి ఇందిరాపార్క్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ కళాశాల రాజీవ్ గాంధీ చౌరస్తా అంబేద్కర్ మీదుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గా మాధవి రమేష్, వైస్ చైర్మన్ గా మధుసూదన్ గౌడ్ తో పాటు మరో 20 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ మాధవి తన మొట్టమొదటి సంతకాన్ని మున్సిపల్ ఉద్యోగులకు అందించే అలవెన్స్ ఫైల్ పై, తాగునీటి సమస్యల పరిష్కారం ఫైల్ పై సంతకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్లలో నాలుగు రోడ్లు రెండు చెరువు చెరువు కట్టలపై రెవిట్మెంట్లు కట్టి మామూలు దొబ్బిన నాయకులు అదే అభివృద్ధి అనుకున్నారు. అభివృద్ధి అంటే గల్లీ నుంచి మొదలై మెయిన్ రోడ్డుకు చేరుకోవాలని వనపర్తి పట్టణంలోని ప్రతి గల్లీని సందర్శించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే 54 కోట్ల రూపాయలతో ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని 50 కోట్లు వనపర్తి పట్టణానికి 20 కోట్లు పెబ్బేరు పట్టణానికి మంజూరు చేయించి పట్టణాన్ని అన్ని రంగాల్లో సుందరీకరణ తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు.వనపర్తి పట్టణానికి 2000 ఇందిరమ్మ ఇండ్లు, పెబ్బేరు పట్టడానికి 500 ఇందిరమ్మ ఇండ్లు అధినంగా మంజూరు చేయించి ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంత ఇంటి కల నెరవేరుస్తా మన్నారు.గత పాలకుల లాగా పంచ కట్టుకుని సోకులకు పోయే రకం కాదని పని చేస్తూ ప్రజల మనలను పొందుతూ ముందుకెళతామన్నారు. గత రెండేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో సర్పంచుల బాధ్యతలు, ఎంపిటిసి బాధ్యతలు, కౌన్సిలర్ల బాధ్యతలు కూడా ఎమ్మెల్యేగా నేనే చూసుకున్నానని నేటి నుంచి ఎవరి బాధ్యతలు వారు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పులకు తావు లేకుండా మున్సిపల్ అభివృద్ధి కోసం పెద్ద జీతగాళ్లలా

పనిచేస్తామని ఎమ్మెల్యే చెప్పారు.ప్రతి వార్డు అభివృద్ధి చెందాలని అభివృద్ధి పనులకు నిధులు లేవనే మాట రాకుండా అవసరమైతే తననిధుల నుంచి కూడా ఖర్చు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు.నేటి నుంచి అందరిపై గురుదరమైన బాధ్యతలు ఉన్నాయని వాటిని విస్మరించకుండా నిర్లక్ష్యం చేయకుండా అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఉపయోగించి పట్టణ ప్రజల మన్ననలు పొందుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వ సుజాత , వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , వనపర్తి మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్పొరేట్ కాలేజీలో దారుణం

-మత్తులో తన్నుకున్న విద్యార్థులు

టిమీడియా, ఫిబ్రవరి20, ఖమ్మం: క్రమశిక్షణకు మారు పేరుగా నిలవాల్సిన ప్రయివేట్ కార్పొరేట్ కాలేజీలు అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయి,అక్కడ చదువుతున్న విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి తోటి విద్యార్థులపై విచక్షణా రహితంగా దాడులకు పాల్పడుతున్నారు,తల్లి దండ్రుల పెంపకం లోపమో లేక విద్యార్థులపట్ల అధ్యాపకుల నిర్లక్షవైఖరో తెలియదు కానీ విద్యార్థుల్లో రోజు రోజుకి క్రూర స్వభావం పెచ్చుమీరుతుంది,లక్షల్లో ఫీజులు కట్టి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనుకుంటే కార్పొరేట్ కాలేజీలు మాత్రం ర్యాంకుల వేటలో విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెంచుతున్నారు,బహుశా ఈ ఒత్తిడి తట్టుకోలేక, విచక్షణ కోల్పోతున్నారు. ఖమ్మం నగరంలో కలెక్టరెట్ కు కూతవేటు దూరంలో ఉన్న ఓ కార్పొరేట్ కాలేజీలో దారుణం చోటు చేసుకుంది,మద్యం, మత్తులో తోటి విద్యార్థిపై విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది,రెండు రాష్ట్రాల్లో "చైనా" దేశం పేరుతో విద్యా వ్యాపారం చెస్తూ, టీవి ఛానెల్లలో, ప్రముఖ వార్త పత్రికల్లో కోట్ల రూపాయల వాణిజ్య ప్రకటనలు ఇస్తూ సొంత డబ్బాలు కొట్టుకునే ఓ కార్పొరేట్ కళాశాలలో జరిగే దారుణాలు ఒక్కొక్కటిగా వెలుగు లోకి వస్తున్నాయి,గత మూడు రోజుల క్రితం కొందరు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు విచక్షణ కోల్పోయి మామిడాల విశాల్ అనే విద్యార్థిపై దాడి చేసి గాయపరిచారు,కండ్ల ముందు జరుగుతున్న దారుణాన్ని అడ్డుకోబోయిన విద్యార్థులపై కూడా దాడి చేశారు,దీంతో దాడిలో గాయపడిన విద్యార్థి గత మూడు రోజులుగా ఓ ప్రయివేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది,ఇక్కడ ప్రధానమైన అంశం ఏమిటంటే దాడీ జరుగుతున్న సమయంలో కలశాల హాస్టల్ కు సంబందించిన వార్డెన్,సెక్యూరిటీ సిబ్బంది అందుబాటులో లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది....

వీడియో తీసిన మరో విద్యార్థి

తన తల్లిదండ్రులకు పంపించడంతో విషయం వెలుగులోకి వావచ్చింది,మరుసటి రోజు ఘటన గురించి తల్లిదండ్రులు యాజమాన్యాన్ని ప్రశ్నించడంతో ఇలాంటివి కాలేజీలో సాధారణంగా జరుగుతూనే ఉంటాయాని నారాయణ కళాశాల యాజమాన్యం విషయాన్నీ లైట్ తీసుకుని కొట్టిపడేసిందని విద్యార్థి తల్లిదండ్రులు వాపోతున్నారు,అంతే కాకుండా కొట్టుకున్న విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి ఏదైనా ఉంటే మీరు మీరు బయట చూసుకోండి,మా కళాశాలకు పూయకండి అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడటంతోపాటు,దెబ్బలు తిన్న విద్యార్థి తల్లిదండ్రులను కూర్చోబెట్టి ఈ విషయం బయటకు పొక్కితే ఈ నెల 26 న జరగబోయే చివరి పరీక్షలకు హాల్ టికెట్ ఇవ్వమని కళాశాల యాజమాన్యం బెదిరింపులకు దిగినట్లు విద్యార్థి తల్లిదండ్రులు

చెపుతున్నట్లు తెలుస్తుంది,విషయం అనోటా,ఈ నోటపడి బయటకు పొక్కడంతో సమాచారం తెలుసుకుని వివరాలకోసం కళాశాలకు వెళ్లిన ప్రతినిధితో మేము మీ యాజమాన్యానికి సంవత్సరానికి కోట్ల రూపయాల యాడ్స్ ఇస్తున్నాం, మీతో పాటు అన్నీ న్యూస్ ఛానెల్స్ కు, న్యూస్ పేపర్లకు కోట్లల్లో యాడ్స్ ఇస్తున్నాం,ఇంత చిన్న విషయానికి కూడా వస్తారా,మీ యజమాన్యానికి చెప్పి మీ ఉద్యోగం పీకించామంటావా అంటూ బెదిరింపులకు దిగడం జరిగింది.

వధూవరులను ఆశీర్వదించిన ఆదిత్య రెడ్డి

టీ మీడియా, ఫిబ్రవరి 20, వనపర్తి బ్యూరో :' గోపాల్ పేట్ మండలం తాడిపత్రి గ్రామానికి చెందిన అరుణ్ గౌడ్ చెల్లెలు వివాహం గోపాల్ పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరిగింది ఇట్టి వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ

-డాక్టర్ పర్యవేక్షణలో మరమ్మతులు

టి మీడియా, ఫిబ్రవరి 20, ఎండపల్లి:ప్రభుత్వ ఆసుపత్రులు అంటేనే శిథిలావస్థకుచేరినభవనాలు,కనీస సౌకర్యాల లేమి అనేముద్రనుచెరిపివేస్తూ, రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అంబర్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవైద్యాధికారి డాక్టర్ లవకుమార్ ఆదర్శంగానిలుస్తున్నారు.ఎండపల్లి మండలంలోని అంబర్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత కొంతకాలంగా అనేకసమస్యలతోకొట్టుమిట్టాడుతోంది.ముఖ్యంగా వర్షాకాలంవచ్చిందంటేచాలు,ఆసుపత్రిపైకప్పునుంచినీరుకారిగదులన్నీజలమయ ంఅయ్యేవి.దీనివల్ల విలువైన మెడికల్ ఫర్నిచర్ చెడిపోవడమేకాకుండ,విధులు నిర్వహిస్తున్నసిబ్బందికి,చికిత్సకోసంవచ్చేరోగులకుతీవ్రఇబ్బందులుఎదురయ్యేవి.విద్యుత్ సౌకర్యం సరిగ్గా లేకపోవడం,ఫ్లోరింగ్ దెబ్బతినడం వంటి కారణాలతో ఆసుపత్రి వాతావరణంఅస్తవ్యస్తంగా మారింది.ఈ దుస్థితిని గమనించిన డాక్టర్ లవకుమార్,కేవలం విధులకు పరిమితం కాకుండా ఆసుపత్రి రూపురేఖలు మార్చాలని నిర్ణయించుకుని.అధికారుల కోసం వేచి చూడకుండా,తన పర్యవేక్షణలో ఆసుపత్రికి మరమ్మతులుచేపట్టారు.ముందస్తుగా రానున్న వర్షాకాలంలో వర్షపు నీరు లోపలికి రాకుండా పైకప్పుకు అవసరమైన పనులు చేయిస్తు,చెడిపోయిన ఫ్లోరింగ్‌నుబాగుచేయించడంతో పాటు,విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని పాడైపోయిన విద్యుత్ తీగలను స్విచ్ లను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తూ, ఆసుపత్రి గదుల్లోకి నీరు చేరకుండా మరమ్మతులు చేపిస్తున్నారు.రోగుల ఇబ్బందులను తన ఇబ్బందులుగా భావించి, స్వయంగా దగ్గరుండి ఆసుపత్రిని బాగు చేయిస్తున్న డాక్టర్ లవకుమార్ చొరవను ఆయా గ్రామాల ప్రజలు స్థానికులు వైద్య సిబ్బంది కొనియాడుతున్నారు.బాధ్యత గల డాక్టర్‌గా ఆయన చేస్తున్న ఈకృషిఅందరికీస్ఫూర్తిదాయకమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జీఎస్‌టీ తరహాలో

భవిష్యత్తుకు సిద్ధం చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే ఏఐ స్టార్టప్ విలేజ్?ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని కోరారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ఆయన కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం స్పష్టం చేశారు.

పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి

టీ మీడియా, ఫిబ్రవరి 20, వనపర్తి బ్యూరో:వనపర్తి పట్టణం, రాజీవ్ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోపాల్ పెట్ మండల్ మున్ననూరు గ్రామానికి చెందిన అనుష సాయిరాం లేడీస్ ఎంపోరియం షాపును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.
మాజీ మంత్రి వెంటపలస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్, తిరుపతయ్య యాదవ్, తిరుమల్, లీలా స్వామి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రామ్, పెద్దముక్కుల రవి, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వనపర్తి మండలం, గోపాల్ పెట్ ఫంక్షన్ హాల్లో జరిగిన శ్రీ బిందు, అరవింద్ గౌడ్ ల వివాహానికి హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కళ్యాణ సాయి గార్డెన్స్ లో జరిగిన బోరెళ్ళి రాములమ్మ, కీశే ఈశ్వరయ్య కుమారుడు తేజ, రాజేశ్వరీల వివాహానికి హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 12 వ వార్డుకు కి చెందిన రాకేష్ యాదవ్, మహేశ్వరిల వివాహానికి హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద మందడి మండలం, జగత్ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మి కాంత్ యాదవ్, జానకిల వివాహానికి

హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వనపర్తి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొప్రైటర్ జిల్లా డిస్ట్రిక్ట్ చికెన్ షాపు అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ సమధ్, మహమ్మద్ అద్నాన్ తాజ్ భరత్, భరత్ పౌల్ట్రీ ఫ్రెష్ చికెన్ షాపును ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, కౌన్సిలర్స్ మురళి సాగర్, ప్రేమ్ నాథ్ రెడ్డి, జోహేబ్, హుస్సేన్, విష్ణుసాగర్, స్టార్ రహీం మాజీ కౌన్సిలర్ సమద్, స్టార్ రహీం హుస్సేన్, ఇమ్రాన్, పాల్గొన్నారు.

చల్లారని క్యాతనపల్లి

కైవసం చేసుకుంది. కాంగ్రెస్ మాత్రం కేవలం 7 సీట్లకే పరిమితం అయింది. అటు మ్యాజిక్ ఫిగర్‌ను దాటి కారు దూసుకుపోవడంతో క్యాతన్‌పల్లి చైర్మన్ ఎన్నిక లాంచనమే అయిపోయింది. కానీ అలా జరిగే ఉంటే ఇంత సినిమా అవసరం ఉండేదే కాదు..!చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం అని తెలిసినా చివరి ప్రయత్నం చేద్దాం అన్న మంత్రి వివేక్ కోటరి నిర్ణయం క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికను రచ్చ రచ్చ చేసింది. ఫిబ్రవరి 16వ తేదీన కౌన్సిల్ ఎన్నిక జరగాల్సి ఉండగా.. మున్సిపల్ కౌన్సిల్ హాల్‌కు బయలుదేరిన సీపిఐ, బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకోవడం హై టెన్షన్‌ను క్రియేట్ చేసింది. ఒక్కసారిగా పరిస్థితులు చేయి దాటి పోవడంతో పోలీసులు తమ లాఠీలకు పని చెప్పాల్సి వచ్చింది.మొదటి రోజు కోరం లేక పోవడం మరుసటి రోజున రెండవ సారి పాలక వర్గ ఎన్నిక సాగాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించడం.. అంతే క్యాతన్‌పల్లి రచ్చ రెండవ రోజు మరింత ఫీక్స్ చేరింది. రెండవ రోజు సైతం బీఆర్ఎస్ శ్రేణులను కాంగ్రెస్ అడ్డుకోవడం.. పోలీసుల ఆంక్షలు.. పోలీసులతో బీఆర్ఎస్ శ్రేణుల వాగ్వాదం.. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఎంట్రీ.. బీఆర్ఎస్ కౌన్సిలర్లతో పాటు ఎమ్మెల్యే కోవలక్ష్మిని మున్సిపాలిటీ వైపు అనుమతించకపోవడం.. అదే సమయంలో మంత్రి వివేక్ కాన్వాయ్ రావడంతో సీన్ ఒక్కసారిగా మారిపోయింది. మంత్రి కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించడం.. పోలీసుల లాఠీఛార్జ్ తో పరిస్థితి చేయి దాటిపోయింది. మరో వైపు నుండి రాళ్ల దాడితో మంత్రి కాన్వాయ్ పాక్షికంగా ధ్వంసం అవడం.. ముగ్గురు గాయాలపాలవడం.. కేసులు, అరెస్ట్ లవరకు వెళ్లింది.దీంతో ఫిబ్రవరి 18వ తేదీన క్యాతన్ పల్లి బంద్ ప్రకటించింది బీఆర్ఎస్. ఆ బంద్ తో మరింత హీటెక్కింది క్యాతన్ పల్లి రాజకీయం.. అదే రోజు బాల్క సుమన్ అరెస్ట్ అసలు కంట్రోల్ చేసేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఇంత జరిగాకా.. అరెస్ట్ ల పర్వం కొనసాగుతున్న వేళ ఏ మొహం పెట్టుకుని అధికార పార్టీకి మద్దతివ్వాలి అంటోంది లోకల్ కామ్రేడ్ లీడర్స్. ఒక వేళ వెనక్కి తగ్గి స్వలాభం కోసం కాంగ్రెస్ తో కలిస్తే జనం ఛీకొడుతారంటోంది లోకల్ సీపిఐ. సీపిఐ అదిష్టానం మాత్రం.. లేదు లేదు ఇంకా నాన్చొద్దు ఇప్పటికైనా ఈ కథకు ఎండ్ కార్ట్ వేద్దాం అది మన వల్లే సాధ్యం అంటోంది కామ్రేడ్ అదిష్టానం.
మరో వైపు కామ్రేడ్ కౌన్సిలర్లకు భారీ ఆఫర్ ఇచ్చేందుకు మంత్రి వివేక్ సిద్ధమయ్యారన్న వాదనలు జిల్లాలో భారీగానే చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఇంత జరిగాక.. ఈ రచ్చకు ఇంకా నిప్పు పెట్టేలా.. ఆ సెగతో చేతులు మరింత కాల్చుకునేలానే వ్యవహరం మారడం ప్రమాదకరమే. చూడాలి మరీ ఇంత రచ్చ జరిగాక.. క్యాతన్‌పల్లి దాడి ఘటనలో అరెస్ట్‌ల పర్వం ఆగకుండా